**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.30.08.2018.**

**<u>దొంగతనం యత్నం కేసులో ఇద్దరు నిందితులకు 5 నెలల జైలు శిక్ష</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.60/2018 సెక్షన్ 457, 380 రెడ్‌విత్ 511 ఐ.పి.సి.** కేసులో నిందితులైన నేపాల్ దేశానికి చెందిన **(1) మాదాబ్ జోషి (20) మరియు (2) రోహిత్ రుఖియా (20)**లపై ది.30.08.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితులు ఇద్దరికి 5 నెలల జైలు శిక్ష మరియు రూ.100/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పైన పేర్కొన్న ఇద్దరు నిందితులు కలసి ది.25.01.2018న రాత్రి సమయంలో విజయవాడ పటమట పోలీస్‌స్టేషన్ పరిధి రామవరప్పాడులో ఉన్న ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ యొక్క ఇనుప గేటు లాక్‌ను పగులగొట్టి చోరీకి ప్రయత్నించడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి చందన చంద్రశేఖర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు కేసు నమోదు చేసిన పటమట పోలీసులు తదుపరి దర్యాప్తులో భాగంగా సిసిఎస్ పోలీసు వారికి బదిలీ చేయగా పైన పేర్కొన్న ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కేసులో నిందితులైన నేపాల్ దేశానికి చెందిన (1) మాదాబ్ జోషి (20) మరియు (2) రోహిత్ రుఖియా (20)లపై నేరం రుజువు కావడంతో 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గారు ది.30.8.18న 5 నెలల జైలు శిక్ష మరియు రూ.100/-ల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---